ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ నవంబరునెల 9-వ తేదీ, ఆదివారము



పడవలపై అనుభవవిద్యను గడించుకుంటున్న శిక్షితులు

విశాఖపట్టణ నౌకాశిక్షణ కేంద్రం

భారత నౌకాసైన్యవ్యవస్థలో విశాఖపట్నంలోఉన్న శిక్షణ కేంద్రం చాలా ముఖ్యమైనది దేశవిభజనలో, కరాచీలో ఉండే శిక్షణ కేంద్రం పాకిస్తానుకు దక్కింది తర్వాతి విశాఖపట్నంలో "ఐ యన్ యస్ సర్కార్స్" అనే పేరుతో ఒక కేంద్రం ఏర్పాటు చేయబడింది ఐ యన్ యస్ సర్కార్స్ అంటే-ఇండియన్ నేవిగేషన్ సర్కార్స్ నౌకా సైన్యపు కేంద్రాల అన్నింటలో ఏదో ఒక పేరుతో పిలవటం సైనిక సాంప్రదాయం విశాఖపట్నం, సర్కార్స్ తీరపు రేవు కాబట్టి, ఈ కేంద్రానికి సర్కార్స్ అని [నౌక] పేరు పెట్టారు ఇదే విధంగా కేంద్రంలోని కొన్ని గదులను "కేబిన్" [పిడలో ఉండే గదిని కేబిన్ అంటారు] అని, జండా స్తంభం ఉండే చోటును "క్వార్టర్ డెక్" అని, కేంద్రంలో "నావికబృందం" అని పిలుస్తారు. సాధ్యమైనంతవరకు కేంద్రంలోని భాగాలన్నింటికీ, పిడలోనిభాగాల పేర్లను పెడ్తారు ఇలా చేయటంవల్ల శిక్షితులందరికీ నౌకా పరిభాష తుణ్ణం గా అవగాహనమవుతుంది నౌకా సైనికునికి పిడలో తన గృహము అనే భావన మనస్సులో నిల్చిపోవాలి శిక్షణకేంద్రంలో ముఖ్యంగా ఆ భావాన్ని కల్గిస్తారు ఐ. యన్ యస్. సర్కార్స్ శిక్షణ కేంద్రం చాలావరకు ప్రాథమిక శిక్షణ నిస్తుంది

ఈ శిక్షణ కేంద్రంలో 600 మంది కుర్రవాళ్లను [శిక్షితుని "బాయ్" అంటారు] తీర్చిదిద్దేస్తున్నారు జీతం పలు రకాలుగా వచ్చేవారు వీరి గాక ఇరువురు ఆఫీసర్లు, 64 మంది కేటింగ్ ఇన్స్ట్రక్టర్లు [అధ్యాపకులు], 300 మంది ఉన్నారు 8 నెలల కొకసారి 90 మంది కుర్రాళ్లను 15½ నుంచి 16½ సంవత్సరాల వయస్సువారిని] కేంద్రంలోకిచేర్చుకుంటారు ఒక్కొక్కరికి 60 వారాలపాటు శిక్షణ నిస్తారు ఈ కేంద్రానికి కమాండర్, కాప్టెన్ బి. యస్ పోమా.

ప్రవేశకులు

కొత్తగాచేరిన ప్రతికుర్రాడు, ముందుగా భారత అధ్యక్షునిపట్ల తన విశ్వాసవిధేయతలను ప్రకటిస్తూ ప్రమాణం చేస్తాడు తిరుపరి, చక్కగా జట్టుకత్తెర వేయించుకొని, స్నానంచేసి, నౌకా సైనిక దుస్తులు ధరించి-నావికా బృందంలో కలిసిపోతాడు అతడికొక వరస సంఖ్యను ఇస్తారు ఇలా చేర్చుకుంటేటప్పుడు ఆ కుర్రవాడిని వైద్యులుపరీక్షిస్తారు ఆరోగ్యంలేని వాడు సైనికుడుగా పనిచేయగలడుకి అతడి అభిరుచులన్నీ అభిరుచులు గలవారితో కలిసి శిక్షణ నిస్తారు ముందుగా 12 వారాలవరకు, నావికుడనైభావాన్ని కల్పించటం, పరిశుభ్రతను అవగాహన నియమాలనూ చెప్పుకోటంతోనే సరిపోతుంది అప్పటికి, అతడికి నావికి, ఆ దుస్తులకు, ఆ సంఖ్యకు అలవాటు పడ్డాడు ఆ తర్వాత ముఖ్య శిక్షణ ప్రారంభమవుతుంది ముందుగా పుర్రాళ్లందరినీ అక్టోబర్ ముతా అని, అర్జున ముతా అని, అశోకముతా అని - ముతాలక్రింద విభజిస్తారు ఈ ముతాలు ఆటపాటల కార్యక్రమాల లో సంచేసేవి ఇదిగాక వేర్వే అంశాలనుబట్టి, ఎలెక్ట్రికల్, స్టోకర్, కమ్యూనికేషన్స్ (సందేశాలను పంపటం, స్వీకరించటం), తిరిగి కొన్ని ముతాలుగా కూడా భాగిస్తారు అందరికీ అన్ని అంశాలను ఏకకాలంలో నేర్పటం సాధ్యంకాదు కాబట్టి ఇలా తరగతుల క్రింద విభజిస్తారు ఇంగ్లీషు, లెక్కలు, ఆయుధాలను ఉపయోగించటం, ఓడకు సంబంధించిన వివరాలు చెప్తుతారు మధ్యమధ్యన ఎవరెంత తెలుసుకుంటున్నారో చూడటానికి పరీక్షలు పెడ్తూ ఉంటారు ఈ పరీక్షలవల్ల, శిక్షణలో వెనక పడుతున్నవారిపైన ఎక్కువ శ్రద్ధ వహించటానికి వీలుకలుగుతుంది

శిక్షణ కార్యక్రమం

శిక్షణ కార్యక్రమంతో, శిక్షితులకు అవసరమైన విశ్రాంతిని, వారి ఆటపాటలను దృష్టిలో పెట్టుకొని తియారుచేయబడుతుంది మూర్యోదయాత్పూర్వం, మేలుకొలుపు కోసం బూరా ఊదుతారు దీన్ని నౌకాసైన్యంలో "రెవెలి" అంటారు అక్కడనుంచి కాలకృత్యాలు. ఆ పైన ఎవరెవరికి ఆరోగ్యం ఎలా ఉందో తెలుసుకుంటారు. అవసరమైనవారిని డాక్టరు దగ్గరకు పంపుతారు రోజూ కుర్రాళ్లతో తమతమ గదులను పరిశుభ్రంచేయాలి ఆ తర్వాతశారీరిక పరిశ్రమ చివరకు, "కలర్స్" కార్యక్రమం - అంటే రంగులపనికాదు - పతాక వందనం అప్పటికి ఫోటోహాజరీ సిద్ధం

ఫలహారాలు చేశాక, పాఠాలు ప్రారంభమవుతాయి ఒంటిగంటతర్వాత భోజనం తిరిగి 2 గంటలనుంచి 4 వరకు బోధన ఆ పైన ఏదో ఒక పానీయం పుచ్చుకొని, ఆడుకుంటారు శిక్షణలో ఆటలకు చాలా ప్రాముఖ్యమిస్తారు. ఈ ఆటలవల్లనే పరస్పరపరిచయం పెంపొందుతుంది సూర్యాస్తమయానంతరం, ఉదయం ఎత్తిన నావికాపతాకాన్ని దించేస్తారు ఇకనుంచి, శిక్షితులు తమకు ఇష్టమైన విధానాలను చూసుకోవచ్చు ఉల్లాసికివల్లి సినిమాలను చూడొచ్చు అయినా, శిక్షణ కేంద్రంలోనే -విశాల కాలక్షేపాలకు, చదువుకోటానికి ఏర్పాట్లున్నాయి సినిమా ఉంది - గ్రంథాలయం ఉంది రాత్రి తిరిగి అందరూ గదులకు చేరుకోటానికి 9 గంటల ప్రాంతంలో బాకా ఊదుతారు

ఈ 60 వారాల శిక్షణానంతరం, తరవాత 50 మందిని "తీర్" అనే ఓడపైన ఆదనపు శిక్షణకోసం పంపుతారు ఇది 12 వారాల శిక్షణ ఎలెక్ట్రికల్ శాఖలో తర్ఫీదు నియ్యాల్సినవారిని జాబితాగర్ లోఉన్న ఐ ఎ యస్ నౌకా



ఒక నమూనా నౌక సహాయంతో శిక్షితులకు బోధ

నటులకు,గాయకులకు రైల్వేకన్సెషన్లు

న్యూఢిల్లీ, నవంబరు 6 నటులకు, గాయకులకు రైల్వేకన్సెషన్లు ఇచ్చే విషయం ప్రభుత్వంవారు ఈ మధ్య యోచించారనీ, మళ్ళీ ఇంకొకసారి పునః పరిశీలింపదలచారనీ రైల్వేల డెప్యూటీమంత్రి ఒ వి అలగేశన్ గారు ఇవాళ ప్రజాసభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు టీచర్లు మొదలైన మరికొన్ని వర్గాలకున్ను ఈ కన్సెషన్లిచ్చే విషయం, ఆలోచింపబడేటట్లుకూడ అయన చెప్పారు

కథానిక

పతితులు

శ్రీ పురాణం సూర్యప్రకాశరావు

దూరంగా వినిపించిన గోలక్రమంగా పెద్దదయి తన చెవులో జరుగుతున్నటే పక్క నర్సురూమ్‌వద్ద నిలిచిపోయి ఒకే స్థాయిలో మ్రోగుతూంటే గట్టిగా చేతి విసుక్కుంటూ లాల్చీ వేసుకుని కైటి కొచ్చారు పంతులుగారు

ఉదయం ఎనిమిదయి ఉంటుంది పల్చని ఎండ కాసినా, చిన్న చలి కూడా విసరుతూ ఉంది

చిన్నదే ఇరవైలు మించి ఉండదు వయస్సు మొహం పచ్చనిదైనా ఏస్నోతో చారికలుకట్టి జేవురించుకునిఉంది కళ్లు ఇంతిలై ఉబ్బి ఉన్నాయ్ జుట్టు ముడి పీడి విశృతంగా మొహంమీదికి పడుతున్నాయ్

సుధ్య మధ్య గుండె బాగుకోవటం, బతిమిలాడటం, ఆ ప్రార్థనా, అంతవరకూ అక్కడ సంబంధంలేనట్టు దూరంగా ఉన్న పంతులుగారి మనస్సు కాస్త కిందకి అంతరాత్మ కాస్త ఓపకిస్తున్నట్టు తోచితీరా అక్కడికివెళ్లి ఆకాస్త విషయం చెవులో పడటంతోనే, అక్కడ జరిగిన మరో సంఘటనతోనూ పరిశ్రాంతి కాలును అంగట్లో తన స్పెషల్ రూమ్‌లోకొచ్చి "బెడ్" మీద చారబడి గట్టిగానే గొణుకున్నారు పంతులుగారు తను వచ్చిన ఈ ఆరు మాసాల్లో ఇటువంటి తగాదాలు ఇక్కడ జరగటం చూడలేదు

పంతులుగారికి కాస్త ఆకలి వేస్తున్నట్టనిపించి కిటికీ రెక్కల్వుత్తిగించి వీధిలోకి చూశారు అప్పుడే ఎండ ముదురుతోంది రోడ్డు మీద జనసంచిక్కబడుతున్నారు ఎనిమిది దాటుతున్నా ఇవాళ సరస్వతి రాకపోవటం ఆలోచించవలసిన విషయం అయిపోయింది ఎప్పుడూ జరగనిది మరి తనింకా నిద్రలోనే ఉంటే తెల తెలవారుతోందనగానే వచ్చి, మర చెంబులో నీళ్లుపెట్టి, బ్రష్, పేస్టుతో పళ్లు సిద్ధంచేసి ఉంచేమని పాయి మరి ఇంత వరకూ రాలేదంటే పంతులుగారు ఆలోచించటంలో ఆశ్చర్యం లేదు ఇందాకటి గొడవ యింకా జరుగుతూనే ఉంది ఆబతి మిలాషే ధోరణి విశేషాల్నుమిసుగెత్తిస్తున్నటుంది ఒక్కొక్కరే అక్కడినుంచి సర్దుకుంటున్నారు వాడు మొండికేళాడే మోవాడి గొంతుక వినిపించటంలేదు ఈ విషయంగూడా మెదుల్తూనే ఉన్నట్టుంది పంతులుగారి మనస్సులో అంతే రంకు ముండ! నమ్మినవాడి నా ద్రోహం! నిజాయితీ ఉండొద్దూ"

ఎవరికీ! ప్రకృతికా, ప్రపంచానికా? ఈమాటలంటూ లోపలకొస్తున్న భార్యను చూస్తూ నాగొణుగుడు అంతా బిగ్గరగా, సవిస్పష్టంగా వినిపిస్తున్నాయన్నమాట" అన్నారు బెడ్ మీద ఘటాన్నిపూర్తిగా ఇటు వేపు తిప్పుతూను

ఎవరేమిటికి? ఏమిటి ఉదంతం?

ఏమీ లేదు ఎందుకింత ఆలస్యం చేశావ్

ఇంత అమాయికంగా అడిగినందుకు కాసేపు ఆడించి ఉంటేదేమరో అప్పుడైతే రాత్రినుంచీ పడ్డ శ్రమ సరసానికి దింపలేదు "అక్కడికే నేనను కున్న వేపే చెయ్యలేకపోయాను యీ మాత్రానికి రాత్రి మూడింటికి చాకిరీకి దిగితే ఇప్పుడిప్పుడు తెలిసి బయటపడ్డం" అంది సరస్వతి చేతిలో సంచీ, కారీరు, ప్లాస్కు టేబుల్ మీద ఉంచుతూను

ఆ కారీరు విప్పితేనేగాని అర్థం కానట్టు చూస్తున్నారు పంతులుగారు

సరస్వతి చప్పున "యింకా అర్థం కాలేదు మీరుత్తి అమాయకులండీ!" అనటంతో పంతులుగారు'నీకూ అట్లా తోచిందీ, ఇంకా నయం బానిశాలూపు వాళ్లెవరైనా వచ్చిపోయారేమో అన్న ఉద్దేశ్యంతో అఘోరిస్తోంది కదా అని కాస్త కంటితడి కూడా చేసుకుని బర్లాను ఓదార్చేవాడిలా తీరా దగ్గిర కెడితే ఇది గొడవ వొంట గొడవ, తిలకాయి ఒంచుకు నేట్టు చేసింది అటువంటి వాటిల్లో కోక్యం చేసుకునే వాడ్నికాను మొదట్నించీ మీరు నెప్పండీ!" అంటు మొదలు పెట్టింది అక్కడున్న వాళ్ళందరూ బాకేసి మాడ్డం నే ఒచ్చేస్తుంటే వాళ్ళంతా పగల బడ్డం వాళ్ళందుకో నిన్ను చూస్తే నవ్వుతూనే ఉంటారు. ఆ అవమానం నెమ్మదు వేసుకుంటూ మాచున్నారన్నమాట" నర్సు బిగ్గరగా నవ్వుతూ రూమ్‌లోకొచ్చింది అది మహాగోల పెట్టేస్తోందండీ లోగలక్షణమో మరేదో చెప్పలేంగాని చేరుంట్లు ఉత్తప్పుడే చిరాగ్గా ఉంటారు ఇప్పుడు మరీను పైగా దీని సాద ఒటి పొద్దుట్నించి చెవులు రోళ్ళడి పోతున్నాయి నే చెప్పుచెప్పాలంట

పంతులుగారు "ఏడిసినట్టే ఉంది" అను వయంగా మూల్గాడారు లోకం కన్నుకప్పడ్డండీ లోకం నోరు మూయించడ్డం కాకుర్తి కుయ్యడ్డం? సరస్వతి తలెత్తి పంతులుగారి వేపు ఓసారి చూసి మళ్ళీ తలవంచుకుంది

కారీయరు విప్పి అందులోంచి తినబండారాలు, విటికని విడిగా పేరుస్తున్న సరస్వతి ఈ సంభాషణలో కల్పించుకోక పోవటంతో పంతులుగారు ఆమెవేపు చూసారు ఏదో అందామనుకుని పంతులుగారి వేపు తిరిగిన నర్సు ఆయన దృష్టి ఆమెవేపు ఉంటే అటుతిరిగి "ఓసారీ! ఇవన్నీ మాకే మిటికే! ఏమిటి విశేషం" అంది వేళాకోళంగా

ఈరోజు పంతులుగారికి "ఏకాదశి" నిండి ఇంక పడిచేది నవ్వుతూ సరస్వతి పంతులుగారి ముఖంలోకి చూచేటప్పటికి ముఖం పాలిపోయిఉంది ఇరవై యేళ్ళ సరస్వతి ముఖంలో నవ్వు వెనకటయిపోయింది పంతులుగారికి అస్థితిలో పంచిలోంచి ఆవిడ గ్లాస్కాయల్లు పంచ, సిల్కు లాల్చీ కొత్తమడతలు కైటికి తీస్తుంటే ఇక సహించలేక "నీమొహం నాకు పుట్టింట్లోజా పండగేమిటి అయి నా ఏకాదశి ఏమిటి! నీకు మచా తెలిసి పట్టు"

"ఏమో నాకుమాత్రం ఏం తెలుసు మీరు చెప్పటమే" టేబుల్ మీద ఉన్న కొలిండరులో సిరాతో కాయబడిఉన్న అక్షరాలను వేలెట్టి చూపిస్తూను

అంత బాగా తెలుపరాని నర్సుమాటకు మాటా కూడబలుక్కుంటూ "నా ఏకాదశివల (57) న జన్మదినం ఎల్లుండి అయింది ప్రతి సంవత్సరం పండగ చేసుకోవటం రివాజు ఈ సంవత్సరం రోగంతో ఆస్పత్రిలో ఉండటం అయింది" చదువుతూనే చెటినించి వచ్చిన పిలుపు నందుకుంటూ నర్సు వెళ్ళిపోయింది

నిట్టూర్చారు పంతులుగారు ఆ నిట్టూర్పు నుండి గత గంటన్నరలో ఎంత బరువెక్కింది స్ఫురింపచేస్తోంది

నీడుత్తిమట్టి బుర్ర నేఅందించినా నా అంతరార్థం తెలుసుకోవే ఏకాదశేళ్ళంటే అదేం అనకుంటుంది నీకు చూస్తే పట్టుమని ఇరవై లేవు "రోషం ధ్వనిస్తోంది కంఠంలో పంతులుగారు ఇంకానేదో అనబోతుంటే సరస్వతి "పోనీలెండి, లేవునా పుట్టినరోజందాం మళ్ళీ రాత్రంతా జాగారంచేసి యీ పిండి

(6 వ పేజి చూడుడు)



అత్యవసరపరిస్థితి యేర్పడినప్పుడు ప్రాంతీయ సైనికులు విమాన విధ్వంసక శతఘ్నులనుకూడా చాలనం చేయవలసివస్తుంది ఆ శాఖలో శిక్షణపొందుతున్న ప్రాంతీయ సైనికదళం

ప్రాంతీయ సైన్యక్రమ పరిణామం

ప్రాంతీయ సైన్యం ప్రథమ వార్షికోత్సవాలు 1951 సం॥ జనవరి నెలలో వారం రోజులుపాటు జరిగినై అప్పటికి ప్రాంతీయ సైన్యానికి ప్రారంభోత్సవం జరిగి సంవత్సరం మాత్రమే అయింది క్రొత్తగా అప్పుడే యేర్పడుతున్న ఆ సైనిక దళాలు నాటికి, కేవలం ప్రాథమిక శిక్షణలను పొందుతున్న సైనికులే వున్నయ్, నాటికి, ఆదళాలు కవాతు చేస్తున్నప్పుడు చూసి చాలామంది ముచ్చట పడ్డారు

ఇప్పటికి మరో 20 మాసములు గడిచినై త్వరితగతిని శిక్షణపొంది అభివృద్ధిలోకి వస్తున్న ఈ దళాలు ఆయా జాతీయ మహోత్సవాల సైనిక విన్యాసాలలో పాల్గొంటూ, పెద్దలందరి మెచ్చుకోళ్లను పొందుతూ వుండటమేగాక ఆరితేరిన సైనికాధికారుల అభినందనలను కూడా పొందుతూవున్నయ్ ఇప్పుడు ఈ ప్రాంతీయ సైనికదళాలు దేశవ్యాప్తంగా పలు దిక్కులా అభివృద్ధి చెందివున్నయ్ ఈ దళాలలో శిక్షణ పొందుతున్న వారు అనేక శాఖలుగా వున్నారు పదాతి దళాలూ, సాయుధ దళాలూ, సిగ్నల్ దళాలూ, ఎంజినీరింగ్ దళాలూ-ఇలా వివిధ శాఖలుగా శిక్షణ నివ్వటం జరుగుతోంది కచ్చితమైన సైనిక దళాలకు ఎలాంటి శిక్షణనిస్తారో ఈ ప్రాంతీయ సైన్యాలను కూడా అదే పద్ధతిలో తిరిఫీదు చేస్తున్నారు

అయితే ఈ ప్రాంతీయ సైన్యాల అభివృద్ధిలో కొన్ని సాధక బాధకాలు లేకపోలేదు ఈ దేశంలో ఇలాంటి ప్రాంతీయ సైన్యమంటూ యేర్పడటం ఇదే కొత్త అందుచేత ఈ వ్యవస్థయొక్క అవసరాలేవిటో అవధులేవిటో చాలామందికి అర్థంకాలేదు ఉదాహరణకు ఇది కొత్తకాబట్టి ఉద్యోగం మాత్రమేనని, శాశ్వతమైన ఉద్యోగం కాదనీ చాలామంది అర్థం చేసుకోలేకపోయారు అందుచేతనే ప్రథమదళాలో చాలామంది దీల్లో చేరటం, అనక ఆ ఉత్సాహం రిక్రూట్‌మెంట్ కార్యక్రమం కొంత మందికొడిగా దిగజారటం జరిగింది అంతేకాదు ఈ శిక్షణ పొందటంవల్ల కలిగే ప్రయోజనాలేవిటో కూడా పూర్తిగా తెలుసుకోలేకపోయారు కాని, వీటిద్వారా సక్రమమైన సైనికశిక్షణ పొందటానికి సావకాశం వున్నదని తెలుసుకున్న తరువాత యిప్పుడు చాలా ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు

కాని ఈ దళాలల్లోకి కొత్తవారిని స్వీకరించటంలో కొన్ని యిబ్బందులు పొడకట్టినై వచ్చేవారిలో చాలామంది ఆరోగ్యవంతులే అయినా, సైనికనిబంధనలకు సరిపోయే శరీరసౌష్టవం వున్నవారు తక్కువ, అందుచేత ఈ నిబంధనలను స్వల్పంగా సడలించటంజరిగింది

గ్రామీణప్రాంతదళాలో మటుకు యం విజయవంతంగా నెరవేరుతు ఇలాంటి ఇబ్బందులేమీ లేకుండా తమ ఉద్యోగులకు ఇలాంటి శిక్షణ చాలామంది యువకులు లభించారు గ్రామీణ యువకులకు సైనిక శిక్షణ పొందడం అదో ఉల్లాసంగా కూడా వుంది

పట్టణప్రాంతాల దళాలకు మరొక యిబ్బంది యేమిటంటే, వీరిలో చేరిన చాలామందిఉద్యోగవద్యోగాలు చేసుకునేవారు అందుచేత వీరు ముందుగా యజమానుల అనుమతిని పొందవలసిన అవసరం వుండటమేగాక, యజమానులు వీరికి కొన్నిసౌకర్యాలు కూడా కలుగజేయవలసివచ్చింది కొంతమంది యజమానులు సహృదయంతో అలాంటి సౌకర్యాలిచ్చి జాతీయ సంతమంది రూపాయలజీతాల రెక్కలను తిలకించి ఈవ్యవస్థయొక్క ప్రయోజనాన్ని గమనించకపోయారు శిక్షణ పొందటానికి ఈదళాలలోచేరి తిరిగి మరి తమ ఉద్యోగాలు పోతాయేమోనని భయం చాలామందికి కలిగింది అందుచేత ప్రభుత్వం పూనుకుని, ప్రాంతీయుల సైన్య శాసనాన్ని సవరించుమా ఒక కొత్తశాసనాన్ని అమలుజరిపారు. ఈ శాసనంద్వారా, యజమానులు అలాంటివారికి తిరిగి ఉద్యోగాలు యిచ్చితీరవలసిన నియమం యేర్పరుచబడ్డది అత్యవసర పరిస్థితులు యేర్పడినప్పుడు దేశాన్ని రక్షించుకోవటానికి గాను శిక్షణ పొందటానికి ముందుకువస్తున్న ఈదేశ పౌరుల యొక్క ఉద్యోగభంగం కలిగి రొట్టెచర్యలనూ ప్రభుత్వం సహించదనీ రక్షణమంత్రి విస్పష్టంగా ప్రకటించారు.

ఇలాంటి శాసనం ఒకటి వున్నా యజమానులనుంచి పూర్తి సహకారం వుంటే తప్ప ఈవ్యవస్థయొక్క అభివృద్ధి సాధ్యమవుతుంది

అతడిప్పుడు మంచి శిక్షణ పొందిన పనివాడయ్యెను

టెరిటోరియల్ ఆర్మీలో చేరిన వ్యక్తులు భారతదేశ రక్షణకు అవసరమైన రిజర్వు సైన్య నిర్మాణానికి తోడ్పడడమేకాక వారు తమ పనులలో మంచి నైపుణ్యం అనుభవం సాధించగల్గుతారు. ఆరోగ్యాభివృద్ధి శక్తిసామర్థ్యాల వృద్ధి క్రమశిక్షణ పొంది జాతికి ఉపయుక్తమైన పౌరులు కాగలరు టెరిటోరియల్ ఆర్మీ శిక్షణ చాలా లాభదాయకమైనదగుటచే దూరదృష్టిగల యజమానులందరూ తమవద్ద పనిచేసే వారిని వారికి తీరికగల సమయంలో ఈ శిక్షణ పొందవలసిందని ప్రోత్సహించడం మంచిది

టెరిటోరియల్ ఆర్మీలో అన్నిరకాల పనివాళ్లు ఇంజనీర్లు సిగ్నలర్లు డ్రైవర్లు వైర్‌లెస్ ఆపరేటర్లు మెకానిక్కులు, వడ్రంగులు గుమాస్తాలు అందరూ కావాలి 15 35 ఏళ్ల మధ్య వయస్సు గలిగి ఆరోగ్యవంతులైనవారందరూ, ఇందులో చేరవచ్చు.

దీని వివరములకు నిలుచనవలసిన మీకు దగ్గరలోవున్న టెరిటోరియల్ ఆర్మీ కార్యాలయానికిగాని మండల కార్యాలయానికిగాని వ్రాసి తెలుసుకోండి

ఎందుకనగా అతను

టెరిటోరియల్ ఆర్మీలో చెరెను

AC 431 TG

కాశాలోని, బొరాబొదూర్ బాదస్థూపాలమీది శిల్పాలలోని నౌకాచిహ్నాలు శిల్పశతాబ్దినాటి ఈ కాష్ఠశిల్పాలు, అల్యంతి ప్రాచీనమైన మననౌకా చరిత్రకు ప్రతిచిహ్నాలుగా మిగిలివున్నయ్.

'ఎరల్ రాబర్టు ఇంపీరియల్ కాడెట్ ట్రోఫీ కాంపిటిషన్' కాలుకుపైవల్సు సేవదల్ కాడెట్ కోర్ అగ్రగ్రామ ఢిల్లీలోని 'రాజపుటానా రైఫిల్సు సెంటర్' లో యేర్పాటుచేశారు ఈ పోటీలో కామన్వెల్తు దేశాలలోని 50 సైనికసంస్థలు పాల్గొన్నాయ్ ఈ పోటీలో చాంపియన్‌గా గెలుపొందినవారికి 'ఇంపీరియల్ మార్క్స్‌మన్' అనే బిరుదునిస్తారు పై చిత్రంలో వున్నవిద్యార్థి (సేవల్ కాడెట్ కోర్) గ్వాలియర్ విక్టోరియా కాలేజిలో బి యస్ సి చదువుతున్నాడు. ఈ పోటీలో పాల్గొని 80 ఇంట 66 మార్కులు సంపాదించాడు.

గ్రంథ సమీక్ష

సంస్కృత కవిజీవితము

రచయిత: బ్రహ్మశ్రీ మల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారు
ప్రకాశకులు వేంకట రామా అండ్ కో విజయవాడ వెల 6-0-0

భారత వర్షములో బహు ప్రాచీన కాలమునుండి వెలసిన వాల్మీకి మొదలు కొని, నవీన కాలములో నారాయణ శాస్త్రి వఱకును గలసంస్కృత కవులలో 812 మంది కవుల చరిత్రలీ గ్రంథమున సంక్షేపముగా చెప్పబడినవి ప్రాసంగికముగా మఱి 800 మంది కవులను గూర్చి, కావ్యములను గూర్చిన ప్రశంస యిందు గలదు మొత్తము మీద 652 పుటలలో 612 మందిని గూర్చి వ్రాసినందులకు గ్రంథకర్త పఱిసందింపఁ వలసినవే!

సంస్కృత భాషలో కవులను గూర్చి, కావ్యములను గూర్చి, పాశ్చాత్య దేశములలోను, మన దేశములోను, బహుముఖముగా పరిశోధన జరిగినది ఆ పరిశ్రమ యంతయు ఇంగ్లీషుభాషలో నున్నది ఇంగ్లీషుభాష తెలియని తెలుగు పండితులకు సంస్కృత పారంపర్యమును గూర్చి తెలిసికొనుట కిట్టి గ్రంథము లా వశ్యకములే కాని సంస్కృత కవి జీవితములవంటి గ్రంథములు, ప్రమాణిక ముగనున్నవి, శాస్త్రీయముగను చారిత్రక పద్ధతులపై రచితములు కానిచో, వాని ప్రయోజనమును శూన్యమై, గ్రంథకర్త పరిశ్రమకు ప్రతిచేటు భంగకరమగును

ప్రస్తుత గ్రంథ రచయిత "అంగాది శాస్త్రముల ప్రకటితము లైయున్న సంస్కృత పారంపర్య చరిత్రాదుల నుండి నా విశ్వాస నీయములైన యే చరిత్రాంశములు గ్రహించితినో యనియు తరువాత ప్రకటితము లైన డాక్టరు యస్. కృష్ణ మూర్తి శాస్త్రి సంస్కృత పారంపర్య చరిత్రాదుల నుండి చరిత్రాంశములను గ్రహించవలయునిందు సందర్భోచితముగా నుద్ఘాటింపబడినవి" అని కృతికర్త విజ్ఞప్తిలో చెప్పియున్నాడు కాని యీ గ్రంథ పద్ధతులేవియు నిందునుపరింపబడలేదు అ కారణముచేత కవులు, కావ్యముల నామాంశాంకితికములనుండి, కాలనిర్ణయ కావ్య విమర్శనము వఱకును ఈ గ్రంథమున ప్రతి పుట యందును దోషములు దొరలినవి పురాణకవులు, కావ్యకవులు, నాటకకర్తలు, ఆలంకారికులు, రాజకవులు, కవయిత్రులు మొదలుగా శీర్షికలుగల పద్ధతివిడిచి, సంస్కృత కవిజీవితమున, కలగూరగంపగా, వరుసయు, వాడియు లేక కవులనుగూర్చి వ్రాయబడి యున్నది తక్కిన శీర్షికలు లేకపోయినను స్త్రీ కవులను పేరున పందర్భముగ గ్రంథము నందు వివాఖదత్తుని పేరుక పూర్వదం భుమీందు కవయిత్రులను గూర్చి వ్రాయుయున్నారు (పుటలు 208-228) మఱి ఇంతేకాక స్త్రీ కవులు, పురుష కవులు మను విభాగములకే కవయిత్రులనుగూడ మఱి చిరోగోలు పాహిత్య శాఖల మనుసరించితిని, దేశమును బట్టిగాని విభాగించిన కవి కావ్యములనుగూర్చి వ్రాసిన దోషము లెన్నో లేగపోవును పునరుక్తము లుండవు ఉదాహరణము 608 పుటలో వ్రాసిన "విశ్వేశ్వర పండితుఁడు", 628 పుటలో 'విశ్వేశ్వర కవి'యను నొక్కరే ఇక కవుల పేళ్లేమి, గ్రంథములగూర్చి యేమి విషయములన్నియు వ్యవస్థితములుగా నున్నవి

పుట 358 పతంకుఁడు — పంతకుఁడు అనుటకు మాఱుగ నుపయుక్తమైనది

పుట 560 ఇతని భారతదంపుపునకు పరవి రామలింగశాస్త్రి, మల్లాది లక్ష్మణప్పామి అను తెలుగువారు వ్యాఖ్యాతలు మొదటి యాతఁడు పరవి రామలింగశాస్త్రి కాదు పరవి రామకవి ప్రసిద్ధాలం కారికుఁడు తెలుఁగు కవి ఈతనిగూర్చి యీ గ్రంథమున లేనే లేదు ఆంగ్ల గ్రంథములలో నున్నది రెండవయాతఁడు మల్లాది లక్ష్మణప్పామి కాదు ప్రసిద్ధపండితుఁడు మల్లాది లక్ష్మణసూరి

పుట 687 శ్రీ కృష్ణ మూర్తి శ 1792 అనగా క్రీ శ 1870 లో దివంగతుఁడయ్యెను

ఈతఁడు క్రీ శ 1876 లోకూడ జీవించియే యున్నాడు చూ గురజాడ వారి కవిజీవితములు.

ఇట్లెన్నియేని యీ గ్రంథమునుండి దూషణమును గాని విస్తరభీతిని విడిచితిని

గ్రంథకర్తలు ఆంధ్రులైసంస్కృత భాషా పాండిత్య బలమువలన ఆంధ్ర భాషా పాండితీధురీణులైనవారు ఆంధ్రులు సంస్కృతి భాషకు, పారంపర్యతమునకు చేసిన సేవ, యఖండమైనది అనిర్వచ నీయమైనది భారతీయ సంస్కృతి వాఙ్మయ చరిత్రలో నాంధ్రుల సంస్కృత సాహిత్య చరిత్రకు ప్రత్యేక విశిష్ట స్థానమునగలదు కాని యీ గ్రంథమున పట్టి ప్రశంస లేకపోవుటయే గాక, ప్రత్యేకముగా గ్రంథమున నాంధ్రులు సంస్కృతి వాఙ్మయము అను శీర్షికకూడా లేదు అట్టి ప్రత్యేకత లేకపోవుటచేత, నాయాంధ్ర జాతీయ సంస్కృతి కవుల చరిత్రయందనేక లోపములు - గానవచ్చుచున్నవి

పుట 470 సింగభూపాలుడు ఈతడు సర్వజ్ఞ బిరుదాంకితుడు ఈతని కృతి, "రత్న పాంచాలిక" లేక "కువలయావళి" అనునది, సంస్కృతమున, తెలుగున ముద్రితమైనది మూడు భాషాంతరీకరణము లిప్పటికి గలవు ఈ కృతి ప్రశంస యిందు లేదు-

సింగభూపాలు నాస్థానకవి విశ్వేశ్వర కవినిగూర్చి చమత్కార చంద్రికను గూర్చి ప్రత్యేకముగా వ్రాయదగినది ఈతడు ప్రసిద్ధుడైన యాలంకారికుడు

పుట 493. శ్రీ కృష్ణదేవరాయలు ఈ రాజకవిని గూర్చి వ్రాసినదంతియు సంబద్ధము, ఈతడు రచించిన జాంబవతీ కల్యాణమను నాటకమును గ్రంథకర్త నెరుగరు అందు సకలకళాభోజ బిరుదను కృష్ణరాయనికి గలదని తెలిసిన బిరిట్టి వ్రాతలు వ్రాసియుండు జాంబవతీ కల్యాణములోని మొదటి రెండంకములు ముద్రితములైనది తెలియక "లిఖిత గ్రంథ పట్టిక చెప్పుచున్నది" అనుట శోచనీయము

పుట 505 రఘునాథ నాయకుఁడు ఈతఁడు రచించిన పారిజాతాపహరణము సంస్కృత కృతికాదు 'ప్రబంధ' మనుమాటయే దానిని వ్యక్తీకరించుచున్నది. మఱియు, "భారతసుధ, వాల్మీకి చరిత్రము, అచ్యుతేంద్రాభ్యుదయము, బలాభ్యుదయము, రుక్మిణీ కృష్ణ వివాహము, రామాయణపారసంగ్రహము మొదలగు పెక్కు కృతులు నిర్మించునట్లు తెలియవచ్చును" అని వ్రాయబడినది గ్రంథకర్త లీ కృతులన్నింటిని తప్పపేళ్లతో సంస్కృతమని భావించి యిందు చేర్చివట్లున్నది

(1) భారతసుధ - ఇది భారతసుధ కాదు - భరతసుధ పంగీతశాస్త్ర గ్రంథము

(2) వాల్మీకిచరిత్ర - ఇది తెలుఁగు ప్రబంధము - సంస్కృతము - రెండు పాఠములు ముద్రితమైనవి.

(3) అచ్యుతేంద్రాభ్యుదయము కాదు - అచ్యుతాభ్యుదయము - ఇది తెలుగు ద్విపదకృతి

(4) బలాభ్యుదయము కాదు - బలచరిత్ర-ఇది తెలుగు ద్విపదకృతి.

(5) రుక్మిణీకృష్ణ వివాహము యక్షగానము

పుట 588 వారణాసి ధర్మసుధి "ఇతని వరకాసుర విజయ వ్యాయోగము చిన్న కావ్యము" అనవే మో వ్యాయోగము చిన్న కావ్యమట! ఆంధ్ర దశరూపకక్రమలను గ్రంథకర్త లే చెప్పదగుదురు ఇతఁడు 'కృష్ణ స్తుతి'ని రచించెనట అది కృష్ణుని గూర్చిన స్తుతికాదు కృష్ణానదిదొక్కస్తుతి కృష్ణాస్తుతి - 'కృష్ణామష్టా' శ్లోకమును చూడుఁడు

పుట 566 కాళహస్తికవి సంస్కృత వసుచరిత్ర "తెలుఁగు వసుచరిత్ర స్వకాలమందే యెంతటి గౌరవమునకుఁ బాత్రమయ్యెనో తెలియఁ గలదు కాని సంస్కృత వసుచరిత్ర యెం దణఁగిపోయినదో" సంస్కృత వసుచరిత్ర యణఁగిపోలేదు తంజావూరి పుస్తకశాలలో నున్నది క్రీ శ 1916 నుండి పరిశోధకులకు తెలిసినది వేదముద్రణభాగ్యము నందబోవుచున్నది

పుట 618 నృసింహకవి ఇతఁడు మైసూరి నివాసి హాలాస్య మహాత్మ్యమను తెలుఁగు వచన కృతి రచించిన యాంధ్రుఁడు హాలాస్య మహాత్మ్యమును తెనుఁగున వ్రాసినవాఁడు నృసింహకవిపోకుడు సంజరాజు కాని నృసింహకవి కాదు కవులచరిత్ర (కం పీ)

పుట 622 నెల్లూరి వీరరాఘవకవి ఇతఁడు తెలుఁగుకవి చరిత్రకెక్కినవాఁడు యాదవ రాఘవ పాండవీయ, వసుంధరా పరిణయకర్త వసుంధరా పరిణయములో రామాయణమును రచించినట్లు చెప్పకొన్నాడు

పుట 646 "ఘంటేపల్లి కుమారస్వామిశాస్త్రి ఈ పురాణమును (చెన్నబసవ పురాణమును) తెలుఁగులో మొదట రచియించినవాఁడు విరూపాక్ష పండితుఁడు తరువాత నిర్మించినవాఁడు అత్తలూరి పాపయామాత్యుఁడు" విరూపాక్ష పండితుఁడు రచించినది తెనుఁగున కాదు, కన్నడభాషలో దీని రచనాకాలము 1584

ఇట్లు చూపబోయి పెక్కులు అన్నింటికన్న ముఖ్యముగా అభినవ కాళిదాస బిరుదాంకితుఁడై, వసూవకు సుమారు వలివిరచించి, ఉద్దండ పండితకవియైన పడిమంటి సర్వముంగళేశ్వర శాస్త్రినిగూర్చి యిందు లేకపోవుటకు గ్రంథమునకు తీరని కళంకము-ఇట్టే, కొక్కొండ వెంకటరత్నము చెల్లంకొండ రాఘవాయకవి, ప్రయాగ వెంకటాద్రిభట్టు మున్నగువారి చరిత్ర లిందు లేకపోవుట యంతకు మించినది.

—కొండిన

వారఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు

నవంబరు 9-వ తేదీ మొదలు నవంబరు 15 వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి (తులు) కుజుడు (12 వరకు ధనుస్సు 18 నుండి రాహువుతో కుజం) బుధుడు (వృశ్చికం) గురువు (మేషం). శుక్రుడు (10 నుండి ధనుస్సు) శని (కన్య) చంద్రుడు(కటక-సింహ, కన్య, తులల్లో)

రాశ్యంతర గ్రహయోగములు

9 రవి-రాహు (కేంద్రం) 10 కుజ శని (కేంద్రం) 15 బుధ - గురు (షడష్టకం)

మార్కెటు మార్పులు

గత వారంలో తగ్గిన వెండి-బంగారములు మొదలగు మార్కెట్లు కొంత పెరుగుతవి అముదాలు,ఆవిశలూరవాణాపకాశములు అగపడడంవల్ల క్రమేణా కొనేవారు ఎక్కువగా అగపడుతారు తాలాడెప్పర్సూ ఇనుములూ హెచ్చి నప్పటికి అమ్మడం మంచిది

వర్షము

మధ్య జిల్లాలలో తూర్పుతీరంలో (11-12-13 తేదీల్లో ముఖ్యంగా ఖండ వృష్టి

మిలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1-వ పాదం)

ఈ వారంలో మీ వృత్తి ఉద్యమము పరిస్థితులు గతవారంలో లాగే యుంటవి 12-13 ల్లో కుజ రాశి చలనంలో పరిస్థితులు గమనించడం అవసరం త్వరపడి వ్యాపార స్పెక్యులేషన్లలో తీవ్రంగా పోవద్దు ఆరోగ్యం మధ్యంతంతి తగ్గుతుంది 9 భోజన శయన సౌఖ్యములు అమరవు ప్రయాణంలో జాగ్రత్త అవసరం 10-11 ల్లో స్పెక్యులేషన్-పేకాటలూ - పొదుపు కార్యాలూ వదలండి 12-13-14 ల్లో పెట్టుబడులూ 15 ప్రయాణం జరుపండి

వృషభం (కృత్తిక,2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో కుజ రాశిచలనం అన్ని వ్యవహారాలలోనూ కొంత తీవ్రతను తగ్గిస్తుంది ఆరోగ్యం గత వారంలో కన్న మేలుగా యుంటుంది వారాంతంలో గత ఆరు వారాలుగా ఆగిపోయిన ప్రయత్నాలూ-పరిస్కారాలూ ముగించ కలుగుతారు బిడ్డల ఆరోగ్యాన్ని గురించి 13 14 ల్లో శ్రద్ధ చూపవలసి యుంటుంది 15 సంఘగౌరవం ధనాదాయం

మిథునం (మృగశిర 3, 4, పాదాలు ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 10 ఉదయం వరకూ సంఘవ్యవహారాలకు ఎంతదూరంలో యుంటే అంత మంచిది అధవా తప్పక పోతే మీ నిర్ణయాలను ఎవరికీ బయలు చేయవద్దు శరీరంలో ఏదో ఒక ప్రదేశంలో బాధ అగపడుతుంది 10, 11, 12 ల్లో కుటుంబంలో ఆరోగ్యం తిప్పగా యుండదు సంఘంలో మీరు సాధించలేని పేమీయుండవు ముఖ్య పరిస్కారాలూ పెట్టుబడులూ అనుకూలంగా నెరవేరుతవి వారాంతంలో అజాగ్రత్త ఆశాభంగం

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో 9 మిత్రులతో విందు వినోదాలతో కులాసాగా గడుపుతారు 10, 11, 12 ల్లో మనస్సు అతి చంచలంగా యుంటుంది మీదుని ఆలోచనలు చేస్తారు ఇరుగు పొరుగులతో కలహాలకు వీలుంటుంది. 13, 14 ల్లో వ్యాపారవృత్తులు లాభకరంగా యుంటవి 15 శ్రీతో కూడిన ప్రయాణం మిత్రులతో వివాదం

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ఈ వారంలో మీరు మీ ఆరోగ్యాన్ని గురించి ఎక్కువ శ్రద్ధవహించవలసియుంటుంది 13 నుండి మిత్రగ్రహం అన్నిమార్గాలా సహాయం చేయగల కుజదేవుడు మీకు ఎక్కువ అనుకూలుడు కుటుంబంలో శుభపుణ్య కార్యాలకు అవకాశం యుంటుంది అనుకూలమార్పులు కలుగుతవి 10, 11, 12 ల్లో మిత్రులకు సహాయపడ కలుగుతారు వారాంతంలో ప్రయాణపరిస్కారాలు లాభకరంగా ముగుస్తవి

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో పరిస్థితులు ప్రథమంలో కొంత అనుకూలంగా అగపడినా చివరకు శ్రమకు లోనుచేసేవిగానే యుంటవి ఆరోగ్యం తిన్నగాయుండదు ఆహారవిహారాల్లో నియమం పదులు తారు వాతావరణపరిస్థితులు కూడా వ్యతిరేకంగా యుంటవి 9 తేదీలో గత ఆరు వారాలుగా ఆగిపోయిన ప్రయత్నాలూ-పరిస్కారాలూ ముగించ కలుగుతారు బిడ్డల ఆరోగ్యాన్ని గురించి 13 14 ల్లో శ్రద్ధ చూపవలసి యుంటుంది 15 సంఘగౌరవం ధనాదాయం

తులా (చిత్త 3, 4 పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 10 ఉదయం వరకూ సంఘవ్యవహారాలకు ఎంతదూరంలో యుంటే అంత మంచిది అధవా తప్పక పోతే మీ నిర్ణయాలను ఎవరికీ బయలు చేయవద్దు శరీరంలో ఏదో ఒక ప్రదేశంలో బాధ అగపడుతుంది 10, 11, 12 ల్లో కుటుంబంలో ఆరోగ్యం తిప్పగా యుండదు సంఘంలో మీరు సాధించలేని పేమీయుండవు ముఖ్య పరిస్కారాలూ పెట్టుబడులూ అనుకూలంగా నెరవేరుతవి వారాంతంలో అజాగ్రత్త ఆశాభంగం

వృశ్చికం (విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో మీ రాశ్యధిపతి రాశిచలనం 18 నుండి మీకు అన్నిరంగాలలో ధైర్య సాహసాలనూ, చురుకునూ ఆరోగ్యాభివృద్ధినీ కలిగిస్తుంది కోర్టు వ్యవహారాలలో అనుకూల రాజీలు కుదురుతవి క్రమేణా కుటుంబ సైమనస్యాలు తొలగడమే కాకుండా అనుకూల పరిస్థితులు పెరుగుతవి 10, 11, 12 ప్రయాణానికి 13, 14 పరిస్కారాలకు పెట్టుబడులకూ అనుకూలం 15 విశ్రాంతి అవసరం

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, 1 వ పాదం)

ఈ వారంలో 18 నుండి గ్రహస్థితులు గత వారంలోకన్నా మేలుగా యుంటవి కుటుంబ ఆర్థిక వ్యవహారాలను గమనించియుండడం అవసరం అనుకూలమైన మార్గం అగపడుతుంది ప్రతికూలబాధ తగ్గుతుంది మీ మనస్సునకు ఆందోళన కలిగించే తొందరులు తగ్గుతవి వారాంతంలో ప్రయాణం పరిస్కారాలూ పెట్టుబడులూ జరుపండి

మకరం (ఉత్తరాషాఢ, 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2,)

ఈ వారంలో గ్రహసంచలనంలో కలిగే మార్పులు ఏమీయుండవు (9, 15 ల్లో తప్ప)మనస్సుకూడా తిన్నగా యుండదు శుభపుణ్య కార్యాలు నిర్ణయంప్రకారం జరుపలేకపోతారు కుటుంబ వ్యవహారాలలో శ్రద్ధ తగ్గుతుంది మిత్రులకుచేసిన వాగ్దానాలు నెరవేర్చలేక పోతారు ప్రయాణాలు సుకరంగా జరుగవు స్పెక్యులేషన్ పేకాటలూ వదలండి

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 18 నుండి వ్యయంలో సంచారం చేస్తారు అందువల్ల కలిగే తొందరులు ఏమీయుండవు చేతనున్న దానిని వదలకుండా గమనించి అన్ని వ్యవహారాలలోనూ ముందుకు నడవండి మేలు కలుగుతుంది బైవాన్నితిప్పు, ఎవరినీ ఆశ్రయించవద్దు ప్రయాణంలో జాగ్రత్త అవసరం వారాంతంలో వ్యాపార స్పెక్యులేషన్లలో అవకాశాలు అగపడుతవి

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో 18 నుండి కుజగ్రహచలనం మీకు కుటుంబ వ్యాపార ఆర్థిక వ్యవహారాలలో ఎంతో మేలును కలిగించకలదు. పరిస్థితులను గమనించి యుండడం అవసరం. శ్రీ ఆరోగ్యం తగ్గుతుంది మిత్రుల కోరికలను ఆదరించలేక పోతారు. 10, 11, 12 ల్లో వ్యాపారవృత్తులు లాభకరంగా యుంటవి పరిస్కారాలూ ప్రయాణం ముగించడం మంచిది. వారాంతంలో మిత్రులను కలుస్తారు కుటి సంప్రదింపులు జరుగుతవి.

ఆంధ్రలిపి సంస్కరణము

శ్రీ తాడూరి లక్ష్మణాచారి

— 2 —

తెలుగు లిపిలోని తిప్పలను అనిర్మాతలు గ్రహించినటుల కనబడుటలేదు ఆ తిప్పల బాధ్యతయంతియూ వీరిదే యన వీల్లేదు కొన్ని సాగరీ లిపి అనుకరణములో కలిగియుండును అనాటి పండితులు లిపి అనుకరణలో అశ్రద్ధగా సంజేహ భీతితో లిపిని నిర్మించియుండురు వారు శ్రద్ధతో శాస్త్రీయముగా ఆనాడే లిపిని నిర్మించిన యిప్పుడీ చిక్కులే కలుగకుండెడివి ఉపేక్షకు కారణము చెప్పుటకు వీల్లేదు

తెలుగు లిపి తిప్పలతడుకగా గలదని యనుట నిజముగా సంతోషకరమే అచ్చులలో అక్షరములన్నీ చక్కగానే యున్నవిగాని ఈకారవర్ణము భిన్నముగా గలదు దీనిని మనవారు సృష్టించి 1000 సం॥ గానవచ్చును పూర్వ చాళుక్య కాలము క్రీ శ 945 కన్న పూర్వము మన లిపిలో గానరాదు సృష్టించినవారి దృష్టిలోనైన ఈనిగూర్చి "ఇ" కారము ప్రక్కన గీటిచ్చిన ఈ దీనికి దీర్ఘ ఈకారముగా భావింపజేసిన ఇ ఈ అని పొలికగలిగియుండి అచ్చుభాగమైన శుద్ధముగా నుండేది "ఇ" కారరూపమునందు కొద్ది మార్పులు కలిగించి "ఈ" దీనిని హల్లులకు దెచ్చి చతుర్థపంచమ అక్షరమును జేసిపెట్టినారు దీనిని హల్లని పేర్చిరి ఈవిధముగా అనేక అక్షరములు కలవు

హల్లులు విపరీతముగా భిన్నించియున్నవి "క ఖ గ ఘ ఙ ట ఠ డ ఢ ణ" పొలిక రహితములు

ముఖ్య లోపములు

హల్లులకు అచ్చులు పరముగానిచో పర్యోచ్చారణ కాజాలదు ఈ లిపిలో అచ్చురహితమైన కొన్ని అక్షరములు యున్నవి "ఖ "జ" ఙ" ఞ ట ణ బ ల ఱ" ఇవి హల్లులుగానట ఒకఅక్షరమునకు రెండు అచ్చులు వచ్చుచుండుట చక్కగా కనబడుచున్నది "మామ మా మొదలైన కొన్నిఅక్షరములకిట్టి లోపము లున్నవి "ఘ ఝ మ యా" వీటికి "ఆ ఉ ఓ" లు పరమగునప్పుడు రెండచ్చులు వచ్చుచుండును

ఇంతవరకే నిలచిలేదు మన లిపి వ్యాపారము తలకట్టులులేని తొమ్మిది అక్షరములుగాక మిగత 27 అక్షరములకు "ఉ" కార, "ఊ" కారములుపరమగునపుడు సహితము రెండచ్చులే వచ్చుచున్నవి "ఉ కు కూ కు ఊ మొదలైనవి తెలుగు లిపికి ఐదు వరుసలు గలవు ఉ మధ్యాక్షరముల దొకవరుస "ఎ" దీనిపై "ఏ" గుడి రెండవ వరుస మరియుదీనిపైపొల్లుగుడి దీర్ఘము మూడవ వరుస క్రింది తకార సంయుక్తము "ఎ" కాలుగలవరుస దీనిక్రింద క్రావడి ఐదవవరుస ఇన్నివరుసలు జేరిన పిదప స్త్రీయనును మహాప్రాణుల పొక్కిలి లెక్కించిన అక్షరములు పలుగున ఇట్టి అక్షరములు పైపుయందు ఒక్క మేలయంత్ర పెట్టి పూరకపోయుటకే కాకుండ ఈ ప్రయాసము లధికముగా యుండుటచేత కొన్ని అక్షరములను ప్రత్యేక పరచి పోతిపోయవలసి వచ్చుచున్నది చిన్నని ఆకారముగల అక్షరముల అచ్చులతో యుక్తమైయున్న హల్లులన్నియు వేరు వేరుగా పోతిపోసిరి

భరించలేని లోపములీ లిపియందున్నవి

వ్రాయుట యొకటి చదవడం వేరొకటి సంయుక్తద్విత్వపదములు శుద్ధతిప్పలతో వ్యవహరించుట బాగా అలవాటు అయినది ఇది తిప్పుడువిధానమనుటకు జిహ్వాబలము లోపింప జేసినది మన ప్రాంతపంతుళ్ళ తిప్పుడు అభ్యాసములు

అభ్యాసము అనుపదమును శాస్త్రీయముగా నుచ్చరించినచో "అభ్యాయసము" అని పలుకుదుము బిశ్వేర్యము అను పదమును శాస్త్రీయము అను పదమును శాస్త్రీయముగా నుచ్చరించినచో "శాస్త్రీర్యము" అని పలుకుదుము శాకరిలిపిలో నిట్లుగాదు వ్రాసిన ప్రకారము పలుకుట, పలికిన ప్రకారం వ్రాయుట జరగుచున్నది ఉ శాస్త్రీయ మును శాస్త్రీయముగా వ్రాయవలయు పనిన "శ" పూర్తముగా "ష" పొల్లుగా "త" పొల్లుగా "ర" అచ్చుయుక్తముగా "య" కారము పూర్ణముగా నాను "ము" కారము పూర్ణముగా వ్రాసినచో "శాషర్యము" (శాస్త్రీయము) అని స్వల్పముగా నుచ్చరించవచ్చును

ఇట్టి లిపి మన తెలుఁగునకు నూతనమైనది కాదని చెప్పుటకు సుప్రసిద్ధ పురుషులు శ్రీ అప్పకవిగారు క్రీ శ 12 వ శతాబ్దములోనే శాస్త్రీయముగా లిపిని సృష్టించియున్నారు అలిపి ఆదరణయందు లేకపోవుటకు కారణములు తెలియుటలేదు ఆ లిపిని జూచినచో ప్రమాదంలేని కారణమున అసహ్యముగా హాస్యాస్పదముగా గోచరించవచ్చును ఆ మాత్రమునకే యీ పద్ధతి దోషయుక్తమని ఈ నూతనలిపి సుతరాయా పనికిరాదని తిరస్కరించవచ్చును

మన లిపి సంస్కరింపబడి ఆదర్శనీయముగా గణింపబడవలయునకే నా అభిమతము దీనికి పండితులు పోషకత్వము వహించియుండుటచే కాకుంతసాహసము కలిగినది. మరేవిధమైన ఆక్షేపణల కవకాశము కలగకుండు నటుల దోషరహితమై శాస్త్రీయముగా నుండునట్లు వ్రాసిజూపుటకై యత్నించుచున్నాను

తెలుగు ముద్రణాభిధానములో తెలుగు ముద్రాలేఖిని (టైపురైటర్) తో చెక్కుడుపనితో శిల్పముతో అక్షరజ్ఞానముతో సంబంధములుండుట చేత వాటి వాటికితగినట్లు మన లిపి లేకపోయుటచే "దేశ భాషలు యందు తెలుగులెస్స" పార్థకము కాజాలదని నా మనవిగ్యాను. (శేషము)

పతితులు

(5 వ పేజీ తరువాయి)

వంటలన్నీ చేసి తీసికొస్తాను ముందే తొమ్మిదిబిందాయి అంటాం"

అవతలివాళ్ళు మరీ మూర్తులైతేతప్ప ఆ అబద్ధం అబద్ధంలా బైటపడితీరుతుంది అడిగా వమ్మేట్టుండాలి ఇరవై ఏళ్ళ లేతమొహం నలభైయేళ్ళ పెద్దతనం ఎక్కడ్నించి కొనితెచ్చుకోగలదు

ఆలెఖ్ఖాని మీరూ అంతేగా ఇవాళే పుట్టింటోంజంటే మీరెందుకు బుకాయించటం అరవైయేళ్ళ పెద్దమొహం కుప్పైయేళ్ళకుకూరతియు, లేతతినం ఎక్కడ్నించి కొనితెచ్చుకుంటారు అప్పుడుగా వమ్మేది"

ఇంతలో ఇందాకటిగోల మళాత్తుగా కృతిమించి రాగాన్ని పడింది వాడి గొంతుక కంచులామోగుతోంది

పరస్వతి దప్పవలేదబోయింది పంతులు గారు ను స్వాం దు కు అంటూ వారించబోయారు హృదయ విదారకమైన ఆ శేకలు సరస్వతిని రెక్కపుచ్చుకునిలేపి మెడపుచ్చుకొని గెంటాయ్ పెంట పంతులుగారు గూడా వెళ్ళారు నోటికొచ్చినట్టుతిట్టి మధ్య కొడుతున్నాడు కూడామ వాడూ జబ్బుతో పీక్కుపోయి వున్నాడు చిదిక చిదిక జులైపడ్డమెడకొంకులూ తిరుగు పొడిగాదగ్గటం, అన్నివిధాల వాడు తుయ రోగి అని తెలిసి పోతూనే ఉంది సరస్వతి వాడ్ని పమిపించి రెక్కపుచ్చుకుని ఇవతలికి లాగి నిలబెట్టింది "ఉండండి" అంటూ వాడింకా బుసలు కొడుతూ ఉరుపుతూనే ఉన్నాడు సరస్వతి అరచిన అరుపుకు ఆగిపోయాడు దాన్ని పమిపించి ఏదో చెప్పబోతుంటే వినిపించుకోకుండా ఏడుపు దిగమింగి, గుండె బాదుకోవటం మాని, ప్రార్థన అని ఏకోనిర్ణయాని కొచ్చినట్లు ఉవ్వెత్తుగా లేచింది సరస్వతి నివ్వెరపోయింది పొద్దుట్నుంచి నా కడుపులో పేగులు పోయాయికదురా! నా ఏడుపు నీ నుండే కరిగిందన లేదురా? రెండు రోజులయింది కడుపుకు తిని. వాడు మాట్లాడలేదు దప్పన "దస్త్రానోయ్! ఏం చారమ బే!" ఆ తాత్కాలిక ఉద్రేకం ఎంతసేపో నిలద్రొక్కుకోలేక పోయింది ఒల్లగిలబడి పోయింది విప్పాల చితింతో మళ్ళీ బిగ్గరగా ఏడుస్తూ నీరసంతో పోవచ్చినట్టు అయిగోడకు ఒరిగి పోయింది

పంతులుగారు సరస్వతి జేపు చూసేసరికి ఆవిడ కళ్ళు తిడిచేసుకొని ఉంది నిర్జీవ పవ్వుతున్నదల్లా స్తంభించి పోయింది ఆమె లేచి "బోతాన్రోయ్!" అని హెచ్చరిస్తూ పారిపోబోయింది సరస్వతి శక్తిలేని పరుగుతో గట్టిగా పట్టుకుని ఎంతో ఆశతోనిపే కంఠంలో నవ్వుతూ "నువ్వెక్కడికి పోతావ్ నాతో రా మీ యింటికిపోదాం" అంటూ దానితో అటునించి అటు మెట్లదిగి వెళ్ళిపోతుంటే ఉదయంనుండి ఎవరూ జోక్యంచేసుకోని విషయం ఈ విడ్డింతగా కదపటంలో రహస్యం ఏమిటో అర్థంగాక మనసులో గింజుకున్నారు పంతులుగారు పేమంటులందరూ బోద్యంగా చూస్తున్నారు చెడ్లు కదలకుండానూ వాళ్ళంతా ఇప్పుడు పంతులుగారి పేపు దృష్టి త్రిప్పటంతో విక్కచచ్చి పోయి, దించినతలి ఎత్తకుండా రూములో కొచ్చిపడ్డారు భార్యమనుగురించిన ఆలోచనలు తిలలు నిండిపోయి ఉన్నాయి

మెట్లుదిగుతూ ఆమె ముఖంలోకి అప్పుడప్పుడు చూస్తూనేఉంది సరస్వతి ఆమె అనుభవించే బాధ, గత స్మృతులు తాలూకు, ఛాయలు ముఖం మీద వ్యక్తమవుతుంటే అటువంటి బాధ ఏ లాంటిదో తెలిసిఉన్న సరస్వతి బుజంమీద చేయి వేస్తూ "మీ నాన్న అంతే ఉన్నవాడు కాడు కాబోలు నిన్ను ఓ యువకుడు కిచ్చి చెయ్యటానికికూడా భ్రోమతు లేనివాడనుకుంటాను వాడిబాధ్యత ఒదిలించుకున్నాడు, అంతేనా?

ఆమె బుర్ర ఊపింది మీ బాబు బతికి ఉన్నాడా"

"ఇంకెక్కడిబాబు! అప్పుడే వచ్చిండు" పోయినతండ్రి మీద ఏమంతి పానుభూతి ఉన్నట్టూ లేదు

ఈ కబుర్లతోనే గేటుబయట కొచ్చేసరికి ఎండ కాగా కుటుంబపుట లాడుతోంది ఒచ్చేపాయ రోగులతో ఆస్పత్రిలోపలా, బైటాకూడా జనం కిటకిట లాడుతున్నారు అసమర్థం తప్పకుని రోడ్డుమీద కొచ్చేసరికి ఆమె చప్పనగడ్డలలో నీళ్లు గ్రక్కుకుంటూ నిలబడిపోయివుంది "రాపోదాం" అని చెయ్యిపట్టుకుపోతుంటే ఏదో గొణుక్కుంది, కంఠంలో ఒణుకుతోనూ, కాళ్ళు తడబడుతూనే సరస్వతిని అనుసరించింది దారిపొడుగునా ఏడుస్తూనే దానితీవితం బరువులన్నీ ఏకకంఠంతో చెప్పకుంటూ పడిచింది ఆ సంభాషణ విభ్రాంతికి పూర్తిగా ఉత్సుకత చూపిస్తోంది సరస్వతి

"ఆ పిరికివడిస్తే పరి అక్కడికి మనవిధి మొగ కనుపిస్తూనే వుంటుంది. ఆ మొగలో పెద్దచెట్టు బ్రహ్మరాక్షసిలా కనుపిస్తూనే ఉంటుంది అది సగం ఊరుమీదకు సగం దక్షిణం వేపు రోడ్డుమీదకు తల విరబోసుకుని ఒచ్చీపోయే బాటసారుల్ని రెక్కలుకట్టి లాక్కొచ్చినట్లు ఎక్కడెక్కడివాళ్లను ఆ చెట్టుకిందకు చేరుస్తుంది పరిమాయింటి తెదురుగా ఉన్న వస్యం పంతులుగారయితే ఉదయమే ఒకర్ర, కత్తి తోనో అక్కడికి చేరుకుంటారు పిల్లలందరికీ ఆయనో కాలక్షేపం ఈ థోరణి ఆథోరణి ఆకట్టడానికి అన్నట్లు సంబంధంలేకుండా చెప్పుకుపోతోంది సరస్వతి

కనిపించే చిన్న అడ్డదారిలోపడి ఆ రోడ్డు అందుకు పేసరికి అక్కడికి కనుపిస్తూ నేఉంది సరస్వతివాళ్ళ వీధి మొదట అక్కడి మహాప్రుషం ఆ చాయలు, దాన్ని చూసి ఏంపరిణ రగ్గవకల్గించాయో అప్పటికి మనసుకాస్త తెరిపిని పడ్డట్టుగా సరస్వతి అవిడ పెదవులమీద త

హిందీ స్వయంబోధిని

తెలుగువారు స్వయముగా హిందీ నేర్చు కొనుటకు, హిందీ వ్యాకరణమును, శీఘ్ర పాఠములను 216 పేజీలు రు 1-12-0 త్రపిమీదట V P దర్శింపు ఉచితం.

హిందీ సిట్యు

ప్రథమము నుండి ప్రవీణ వరకు అన్ని పరీక్షలకు ఉపయోగపడు పుస్తకములు "హిందీ విద్వాన్" శ్రీరాములు సుస్త, గవర్నరుపేట, విజయవాడ-2

జండు

ఓవోయుటోలిన్

(ZANDU OVOYUTOLIN)

స్త్రీల గర్భశయ రోగములకు ప్రశస్తమగు మంగు ఇది ముట్టుకుట్టు కొప్పి, ఋతుస్రావము సరిగా లేకుండుట, అధికముగా నగుట, శ్వేతప్రదరము, గర్భ స్రావము, గర్భపాతము, గర్భశయమునందు నొప్పిమున్నగువాటికి బాగొట్టును.

ఇందు ఎలెక్ట్రిన్, అశోక, అబ్రోమా, అసుస్టా, బైబర్నిం, శతావరి, లోధ్ర, కులాంచ, గ్లిజరిన్, అనువిని కలవు

6 ఔన్సులు రు 4—0—0.

మంగుల పాపులలో, జండు కంపెనీ ఏజంట్లవద్దను దొరకును

సోల్ ఏజంట్సు

దామోదర్ అండ్ కో,

113, పైనియప్ప నాయక్ స్ట్రీట్, మద్రాసు - 3.

బ్రాంచ్ 10/94, మెయిన్ బజార్, విజయవాడ

"ZANDU"

Less than Half Price

PUJA CONCESSION

SYPS GUARANTED

No 15 SIZE 10½" WATER PROOF SHOCK PROOF

15 JEWELS CHROME 8½/ 38/-
17 JEWELS CHROME 9½/ 42/-

No 16 SIZE 7¾"

5 JEWELS ROLD GOLD 26/- 30/-
15 JEWELS ROLD GOLD 36/- 40/-

No 17 SIZE 6¾"

4 JEWELS CHROME 37/- 18/-
4 JEWELS ROLD GOLD 42/- 20/-
15 JEWELS ROLD GOLD 80/- 35/-
GERMAN POCKET WATCH 25/- 11/-
RADIUM DIAL 30/- 12/-
TABLE CLOCK
SWISS 40/- 18/-
ENGLISH 45/- 20/-
Catalogue Free

MODEL PEN SUPPLIERS

P. B. No. 6772 CALCUTTA-7

౨౭ సంవత్సరములు అనుభవము గల

రెడ్డి అండ్ కో. (రజిస్టర్డు)

సర్వమానవర్గ రోగ నిపుణులు

కుష్ఠు, బొల్లి కి గ్యారంటీ లిఖితపు

పటాలగు, ఉచితము.

రెడ్డి అండ్ కో. గోపాలపురం 00

(తణుకు తాలుకా, పశ్చిమగోదావరి జిల్లా)

THE UNITED CONCERN

ది యునైటెడ్

కమర్షియల్

బ్యాంక్ లిమిటెడ్

వెల్లింపబడిన మూలధనం

రు 2 కోట్లు

నిలువ నిధి

రు 67½ లక్షలు

*

ఇండియా, పాకిస్థాన్ బర్మా, సియాం హాంకాంగ్ లలో అన్ని ముఖ్య నగరములలో గ్రామములలో, ప్రపంచమంతటను ఎడ్వాన్సీ ఏర్పాట్లు కలిగి ఈ బ్యాంకు ధరత దేశములలోను విదేశములలోను ఉత్తమమైన సేవచేయుటకు పూర్తి వసతులు కలిగియున్నది

*

హెడ్ ఆఫీసు. కలకత్తా

I WISH YOU A YEAR Gift Certificates

పంచాంగములు

శ్రీ రావినూతల ఆంజనేయులు

నవంబరు 16—వ తేదీ మొదలు నవంబరు 22 వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి - బుధులు (వృశ్చికం) కుజ-రాహువులు (సింహం) గురువు (మేషం) శుక్రుడు (ధనుస్సు) శని (కన్య) చంద్రుడు (తుల, వృశ్చిక, ధనుర్రాశులలో)

రాశ్యంతర గ్రహయోగము

17 బుధ రాహు (త్రికోణం) 20 బుధ (వక్రం) 21 శని సెప్ట్యూక్ (యుతి).

మార్కెటు మార్పులు

21 శని సెప్ట్యూక్ యుతి వాయిదా మార్కెట్లకూ - లోహములకూ తగ్గించ కలిగే యున్నది. అన్ని వ్యాపారములూ సందేహములలో కూడి యుంటవి చట్టా వ్యాపారమునకు దూరంగా యుండడం మంచిది.

వర్షము

కన్యానవాంశంలో శని సంచారం వర్షమునకు అవకాశం యివ్వదు 21 తర్వాత తూర్పుతీరంలో ఖండవృష్టి కలుగుతుంది

మీలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1-వ పాదం)

ఈ వారంలో కుజ, బుధ, శుక్ర, శనులు అనుకూలురు వ్యాపార వృత్తులలో 19 సాయంత్రంవరకూ అనుకూలత అగపడుతుంది 20, 21 ల్లో ఆరోగ్య భంగం, ఆశాభంగం కలిగినూచన లున్నవి విశ్రాంతి అవసరం. సంఘంలో వాదోప వాదాల్లో ప్రవేశించ వద్దు 22 ప్రయాణం, పరిష్కారాలూ జరుపవచ్చు. మొత్తంమీద పరిస్థితులు మిశ్రమపలితములు కలిగి యుంటవి. వారాంతంలో మిత్రులను కలుస్తారు సహాయం కలుగుతుంది.

వృషభం (కృత్తిక,2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో శుక్రుడుమాత్రమే అనుకూలుడు. గ్రహబలం ఎక్కువగా లేకపోయినా మనస్సు విశ్రాంతికలిగి యుండంవల్ల చక్కగా ఆలోచించి, వృత్తి ఉద్యమాలు జరుపకలుగుతారు మీ సలహా అనేకులకు కావలసియుంటుంది మంచి మిత్రులతో మంచి ఆలోచనలతో కాలం జరుపుతారు. ఆరోగ్యం విషయమై వారాంతంలో శ్రద్ధవహించక తప్పదు. 15, 16 పరిష్కారాలకూ పెట్టుబడులకూ ప్రయాణానికీ మంచిది.

మిథునం (మృగశిర 3, 4, పాదాలు ఆర్ద్ర) పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో బుధ గురు రవులు అనుకూలురు. 17 సాయంత్రంవరకూ మీ ఆలోచనలకూ నిర్ణయాలకూ ప్రాముఖ్యం యివ్వవద్దు చేసే ఆలోచనలకూ జరిపే పనులకూ సంబంధం యుండదు ఆరోగ్యంకూడ తృప్తికరంగా యుండదు సంఘ వ్యవహారాలు మనస్సును తిన్నగాయుంచవు 18, 19 ల్లో మిత్రుల కుపరించకలుగుతారు పరిష్కారాలూ పెట్టుబడులూ ప్రయాణం లాభకరంగా ముగుస్తవి. 20, 21, 22ల్లో స్పెక్యులేషన్ ఆపండి ప్రయాణం శ్రమతో కూడియుంటుంది.

కర్కాటకం (పునర్వసు 4 వ పాదం పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో శని యొకచే అనుకూలుడు. 19 సాయంత్రంవరకూ అత్యంత జాగ్రత్తతో అన్ని వ్యవహారాలనూ జాగ్రత్తగా చూచుకొనవలసి యుంటుంది. 18, 19 ల్లో ఆరోగ్యభంగం, వ్యాపారవృత్తుల్లో నిరాశా కలుగుతుంది. కార్యక్రమానికి ఆటంకాలు ఎక్కువ. 20, 21 ల్లో మీరు ప్రయత్నించి సాధించ లేనివేమి యుండవు. వారాంతంలో ప్రయాణం మిత్రసమాగమం.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ఈ వారంలో కుజ బుధ గురు శుక్రులు అనుకూలురు. వ్యాపార వృత్తులలో మార్గం సుగమంగా యుంటుంది ఉద్యోగ నౌకరీలను ఉత్సాహంతో జరుపకలుగుతారు మిత్రసహాయం కలుగుతుంది కుటుంబ ఆర్థిక పరిస్థితులు సంతృప్తికరముగా యుండవు. 16 17 ల్లో పరిష్కారాలూ ప్రయాణం - వారాంతంలో పెట్టుబడులూ జరుపండి పరిస్థితులు గత వారంలోకన్నా ప్రోత్సాహకరంగా యుంటవి.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో రవి-శుక్రులు అనుకూలురు. మీరు అన్నివిధాల మరికొంత ఓర్పును చూపవలసి యుంటుంది. ప్రపంచంలో నుండి మీ మనోవృత్తిని ఎంత మరలించుకొనగలిగితే అంతి మంచిది. ఆరోగ్యం కొంత తగ్గుతుంది. కుటుంబ ఆర్థిక పరిస్థితుల్లో చెప్పుకోతగిన లోటు లేకపోయినా పలుమారు తీవ్రమైన ఆలోచనలకు లోనవుతారు. 18-19 ల్లో పరిష్కారాలూ-పెట్టుబడులూ ప్రయాణం జరుపవచ్చు.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో గురు-శుక్రులు అనుకూలురు. దూరప్రయాణ తొందరలు తగ్గుతవి. కాని ఎక్కువ వ్యయ ప్రయాసలకు లోనవుతారు ఆరోగ్యంకూడ తృప్తికరంగా యుండదు 16 ఆప్తులను కలుస్తారు విందు వినోదాలలో పాల్గొనవలసి వస్తుంది 17-18 ల్లో ఇరుగు పొరుగులతో, వ్యవహారాలలో పేచీలు కలుగుతవి 19-20-21 ల్లో పరిష్కారాలూ - పెట్టుబడులూ - లాభించ కలవు - వారాంతంలో శ్రమతో కూడిన ప్రయాణం - ఆశాభంగం.

వృశ్చికం (విశాఖ 4 వ పాదం అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో శుక్రుడూ కుజుడూ కొంతవరకు శనీ అనుకూలురు వ్యాపారవృత్తుల్లో మంచి అవకాశాలు కలుగుతవి కాని మీమనస్సును వృత్తి ఉద్యమములపై కుశ్రద్ధతో మరలించడం అవసరం. ఆరోగ్యం గతవారంలోకన్నా మేలుగా యుంటుంది. 16-17 ల్లో మిత్రులకూ శుభకార్యాల పేరుతో ఖర్చులు పెరుగుతవి. 18-19 ల్లో ప్రయాణం-మిత్రసమాగమం 20-21-22 ల్లో విశ్రాంతి అవసరం. 22 పరిష్కారాలూ-పెట్టుబడులూ-ప్రయాణం జరుపండి.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ, 1 వ పాదం)

ఈ వారంలో గురు-శుక్రులు అనుకూలురు వ్యాపార వృత్తులకు ఆటంకాలు ఏర్పడుతవి దైవబలం తగ్గినప్పుడు కలిగే మార్పులను గమనించ కలుగుతారు శారీరకం-మానసికంగాకొంత బలహీనత ఏర్పడుతుంది వ్యాపార స్పెక్యులేషన్లలో తీవ్రతను తగ్గించుకొనడం అవసరం. 16-17 ల్లో పరిష్కారాలూ, 20-21 ల్లో ప్రయాణం-శుభకార్యనిర్ణయాలకూ అవకాశంకలుగుతుంది. 22 కరహం పొరపాట్లూ.

మకరం (ఉత్తరాషాఢ, 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2,)

ఈ వారంలో రవి బుధ-శుక్రులు అనుకూలురు. వ్యాపార వృత్తుల్లో అనుకూల పరిస్థితులు కలుగుతవి. ఆరోగ్యం కూడా గత వారంలోకన్నా మేలుగా యుంటుంది. శుభపుణ్యకార్యాల పేరుతో ప్రయాణం చేయకలుగుతారు మనస్సునకు తీవ్రమైన ఆలోచనలు కలుగుతవి 18, 19ల్లో ప్రయాణ పరిష్కారములు లాభకరంగా ముగియకలవు. 20, 21 ల్లో శ్రమధనశ్రమ కొరగాని ఖర్చులూ. కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈవారంలో రవి, బుధ, శుక్రులు అనుకూలురు క్రమేణా మీపరిస్థితుల్లో ఎట్టి అనుకూలమార్పులు కలుగుతున్నవో గత ఆరువారాల మార్పులను గమనించితే గ్రహించ కలుగుతారు. ఆరోగ్యాభివృద్ధి కలుగుతుంది. వృధా ఆలోచనలు క్రమేణా తగ్గుతవి. మనస్సును స్వాధీనంలోనికితీసుకొనకలుగుతారు. కుటుంబపరిస్థితులు ప్రోత్సాహకరంగా యుంటవి. వ్యాపార స్పెక్యులేషన్లలో మీఅంతరాత్మను గమనించి పొండి. మేలు చేయకలుగుతుంది.

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో కుజ గురువులు అనుకూలురు. 16, 17 ల్లో స్పెక్యులేషన్ పేకాటలూ పందెములకు దూరంగా యుండండి 18, 19 ల్లో ఆరోగ్యం తిన్నగా యుండదు కుటుంబపరిస్థితులు విశ్రాంతి నివ్వవు క్రొత్తగా ఏ వ్యాపార వ్యవహారాలలోనూ ప్రవేశించవద్దు. వారాంతంలో ప్రయాణం ఆటంకాలతో కూడియుంటుంది 22 పెట్టుబడులకు మంచిది.

తులారాశిలో శని ప్రవేశం

మద్రాసు, నవంబరు 14 జ్యోతిషమణి, జ్యోతిష విద్యాభూషణ యం వి శాస్త్రిగారు ఇట్లు వ్రాస్తున్నారు

"జ్యోతిష శాస్త్రరీత్యా లెక్కలు వేసి సావధానముగా పరిశీలన జరిపిన పిమ్మట నాకు పొడగట్టిన అభిప్రాయములు ఇందుమూలమున తెలుపున్నాను శనిగ్రహము ఈనెల 24 వ తేదీ సోమవారమునాడు ఉదయము 8-40 గంటలకు తులరాశిలో ప్రవేశించున్నాడు, తనపాలిటికి ఉచ్చస్థానమైన తులలో శని ప్రవేశించుచున్నాడు. కాబట్టి దేశములో ఆహారసమృద్ధి ఏర్పడి, అన్నివిధాలా సుభిక్షత పేర్పడగలదు. ప్రపంచమంతట శాంతికూడ నెలకొనగలదు మనదేశములో అధికార స్థానమునందున్నవారు తమ పదవ కాశమును పురస్కరించుకొని అన్ని సమస్యలను జయప్రదముగా పరిష్కరించ గలుగుదురు. రానున్న రెండు సన్నర సంవత్సరాలు అన్ని విధాలా మంచిరోజులుగా కనబడుచున్నవి."

కొండమీద వెలుగు, ధ్వని

జయితి, నవంబర్ 13. ఈగ్రామానికి దక్షిణంగా ఫర్లాంగుదూరంలోగల కొండపైన 8. వ తేదీరాత్రి ఉన్నట్టుండి గొప్పవెలుగు కనిపించింది ఎలెక్ట్రిక్ దీపాలవలె ఎన్నో దీపాలు కనిపించాయి. చుట్టుపట్ల గ్రామాల వారంతా విస్మయాసక్తులైనారు. తిరిగి 10. వ తేదీరాత్రి 9 గంటల వేళ అట్లాగే పెద్దవెలుగూ, శంఖు, గంట వాయించినట్లు ధ్వనీవచ్చాయి ఈ సారి వెలుగు ఒకచోటే పెద్దదీపం వలెవుంది. ఈ వెలుగూ. ధ్వనీ 2 గంటల పాటు వున్నాయి. చుట్టుపట్ల గ్రామాలవారు కేకలువేయగా మాయమైనాయి. ప్రజలు ఆందోళన పడుతున్నారు.

ఆంధ్రలిపి సంస్కరణము

శ్రీ తాడూరి లక్ష్మణాచారి

— 3 —

యంత్రములు యందలి ఇక్కట్టుల గనిపెట వాటి కనుకూలముగా నుండునట్లు లిపిని సంస్కరించ వలయునని ముఖ్యోద్దేశములో శ్రీ యం యస్ వెంకయ్యగారు లిపిని సంస్కరించిరి ఈ విధముగా అనేక పరిశోధకులున్నారు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు మాత్రము ఇప్పట లిపిరీతికి టైపు రైటింగ్ కుదురనే కుదురదు అని వారు నొక్కి చెప్పి, లిపిని సంస్కరించడం ఆశ్చర్యమే మనకనుకూలముగా యంత్రి నిర్మాణములు చేసికొనవచ్చును గాని మన లిపి శాస్త్రీయముగా లేదని కొన్ని విషయములు ముందుపెట్టుకొని సవరించినాను

1 లిపి పూర్వరూపములకు ఆచారములకు సీలభంగంఅవరకు దాని తెలుగతనము (ఆంధ్రత్వము)ను గాపాడుట

2 బోధనా పద్ధతులయందు ఉపాధ్యాయులకును, అభ్యసించు విద్యార్థులకు సౌలభ్యము గలిగించుట

3 సంస్కృత లిపిమాదిరి వ్రాసిన ప్రకారము చదువునట్లు చదివిన ప్రకారము వ్రాయునట్లు యేర్పరుచుట.

4 వ్రాతకు యెక్కువ కష్టము లేకుండా అవకాశ మున్నంత వరకు కలమెత్తి వ్రాయకుండ నుంగుట

5 మోనో టైపునకు సౌలభ్యము గలిగించుట.

6 టైపు రైటర్ యంత్ర నిర్మాణమునకు వలయు సౌకర్యము గలిగించుట.

7 ముద్రాక్షర శాలలందు అక్షరముల కూర్పులకు, విప్పలకు గలుగుచుండిన దైనిక సంకటముల దొలగించుట

8 కర్నాటక లిపికిని తెలుగు లిపికిని సంబంధముండుటచే ఒక్క లిపియే ఉభయములు అంగీకరించునట్లుండుట

9 సుస్వరూపముల నొందియుండుట.

10 యంత్రముల సౌలభ్యము కొరకై లిపిని తగ్గించి భాషకు నష్టముగలిగించకుండుట.

ఈ పది నియమముల ముందిడికొని తెలుగు లిపిని సంస్కరించినాను

ఈ దిగువ చిత్రము చూడవగును.

మెత్తి వ్రాయవలసి యుండును దీనిని ఒకసారికే వ్రాయవచ్చును రూపములో విశేషాంతరములేదు

చ - రెండవవర్గ మొదటి అక్షరము. దీని ప్రక్కన పొక్కిలి నిచ్చిన 'ఛ' కారమునను ఇదేవిధముగా 'జ' కారమునకు పొక్కిలి నిచ్చిన 'ఝ' కారముగా మారును "ఞ" కారము స్వతంత్రాక్షరము దీనినివ్రాయవలయుననిన మూడు పర్యాయములు కలమెత్తవలసి యుండును ఇపుడు ఒకసారికే వ్రాయవచ్చును దీనినే నిలువుగా త్రిప్పబడినది

ట - మూడవవర్గముయొక్క మొదటి అక్షరము దీనిలో మార్పు గలిగించబడినది. దీనిని శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు ఇదివరకే సూచించియున్నారు. దీనిప్రక్కన పొక్కిలినిచ్చిన 'ఠ' కారముగా మారును 'ఢ' కారములో కొద్ది మార్పుగలిగినది ఇది క్రొత్తగాదు చేతి వ్రాతియందు అనేకులు ఈ విధముగానే వ్రాయుచుందురు ప్రక్కన పొక్కిలి నిచ్చిన "ఢ" కారము గా మారును ణ కారము స్వతంత్రాక్షరము దీనిలో కొద్దిమార్పుగలిగినది. పై భాగములో మధ్యనుడిని తొలగించబడినది, దానివల్ల అక్షరము చిత్తుగా దృశ్యమగును

త నాలకవర్గము యొక్క మొదటి అక్షరము ప్రక్కన పొక్కిలి నిచ్చిన "థ" కారమునను "ద" కారమునకు పొక్కిలి నిచ్చిన "ధ" కారమునను "న" ప్రత్యేకముగానే యున్నది.

ప బిదవవర్గముయొక్క మొదటిఅక్షరము దీనికి కొద్దిమార్పుగలగినది. లేనిచో రెండు పర్యాయములు వ్రాయవలసి యుండును. పురాతనలిపి క్రీ. శ, 1428 నాటిది పొందబడినది ప్రక్కన పొక్కిలి నిచ్చిన "ఫ" కార మేర్పడును "బ" కారమునకు ప్రక్కన పొక్కిలినిచ్చిన "భ" కారముగా మారుచున్నది "మ" స్వతంత్రాక్షరము దీనిలో విశేషమై మార్పుకలిగించకుండా పూర్వ చాళుక్యలిపి మార్పు కాలము క్రీ శ 11 వ శతాబ్దము నాటి మకారమునే యేర్పాటు జేయబడినది. లేనిచో అక్షరపరిమాణమున కన్న లంబమై ఒకారమును కలిగించవలసి వచ్చి యందు ప్రత్యేకమే స్ఫురింపజేయుచున్నది అందుకై "ల" కారమునకు పొల్లులిచ్చినది 'శ' కారముగాక 'లహ' అని ఉచ్చరించవచ్చును. ఈ కారణము చేత పూర్వరూపము నే పొందబడియున్నది

వ= కారము పూర్వరీతిగానే యుంచబడినది

ఊష్మములు

శ కారము పూర్వరీతిగానే యుంచబడినది

ష. కారము వెంగిలిలిపి క్రీ శ. 4 వ శతాబ్దమునాటిది పొందబడినది. లేనిచో దీనిని రెండుపర్యాయములు కలమెత్తి వ్రాయవలసియుండును.

స దీనియందుగూడా కొద్దిమార్పు కలిగినది "స" కారము వ్రాయవలయునిన రెండు పర్యాయములు కలమెత్తి వ్రాయవలసి యుండును. కాకున్న "న" కారమును బోలి యుండును కాబట్టి ప్రక్కన ముడి కలిగించబడినది

హ. కారము పూర్తిగా మార్పబడినది "హ" అక్షరమునకు "ఒ"ప్రత్యమిచ్చినపుడు "య" కార అక్షరమున కుండిన చిక్కులే దీనికి యుండుట వలన ఎత్వము కొమ్ము మళ్లి దానికి దీర్ఘముగలిగి లంబమై నాలుగు అక్షరముల పరిణామముతో "హో" యగును. అందుచే కర్నాటక "హ" కారమునే అనుకరించబడినది

ఱ. కారము "ర" కారముయొక్క అలఖుపుగా నేర్పడినను ధ్వనియందు ప్రత్యేకమే స్ఫురింప జేయుచున్నది. అందుకై "ర" కారమునకు పొక్కిలి నిచ్చిన "అ" కారమునకు పొక్కిలి నిచ్చిన "ఱ" కారమునను "రహ" అని ఉచ్చరించవచ్చును ఈ కారణముచేత పూర్వరూపమునే యుంచి అందు అడ్డగీటు మాత్రము తొలగించ బడినది. కాకున్న దాని ప్రక్కన అచ్చును [illegible] నపుడు కలమెనుకకు పోయి వ్రాయవలసి యుండెను లేదా రెండు పర్యాయములు కలమెత్తి వ్రాయవలసి యుండెను.

'చ' 'కార' 'జ' కారములకు 'చ' కార 'జ' కారముగా వ్రాయవలసి వచ్చినపుడు. అన్య భాషాపదములు వ్రాయునపుడు వచ్చుచుండిన 'ఖ' 'గ' 'ఫ' అను వాటికి క్రింద చుక్కలిస్తబడినవి.

'ఫ' కారము తప్పుగా వ్రాయబడుచున్నది. ఇంగ్లీషులో యుండు 'F' ను చేర్చి వ్రాసిన పదములు 'ఫ' కారమునకే పైన తొవత్తు రీతిగానుండు చిహ్నము నిచ్చి పదపూర్తిజేయుచున్నాము.

'ఫ' కారాక్షరము ఓష్ఠ్యము 'యఫ్' (P) అను అక్షరముయొక్క ఉచ్చారణము దంతోష్ఠము కాన తెలుగు లిపిలో ఒక 'వ' యను అక్షరమే దంతోష్ఠ్యము గాగలదు 'వ' కారమునకై పై చిహ్నమో, క్రింద చుక్క నొకలిగించుట సమంజసమును ఇట్టి చుక్కలు గలుగుచుండినపుడు రెండు వరసలు వచ్చుచున్నవని ఆపోహను గలుగవచ్చునుగాని అచ్చట మెలత్రిప్పబడి దాని మిందము బద్దలు (లెడ్డులు) వచ్చును ఈ విధమైన కొర్కిక విషయములు వ్రాసి బోధించవలసిన అగత్యమిందు లేదు

అర్ధానుస్వారము:

ఈ అర్ధానుస్వారము ఆంధ్రదేశమున క్రమక్రమముగా లోపించివందున ఈ కాలములో తరుచుగా దీనిని ఉపయోగించుటలేదుగాని అన్యభాషా పదములు తెలుగు లిపితో వ్రాయునపుడు దీని అవసర మెంతేని కలుగును. ఉ 'కహ' అని వ్రాయుదుము తప్పు. ఉచ్చారణ తప్పు, భావముగూడా తప్పినది. కహా అనగా అన్నాడు, అని తెలుగులో వ్రాయబడి యున్నది కాని నాగరీ లిపిలో యెక్కడ అనే భావముతో వ్రాయబడినది. మన లిపిలో స్పష్టముగా వ్రాసినచో "కహాఁ" అని యుండును అనగా ఎక్కడ?

'వహా' అని వ్రాయుట తప్పు. ఉచ్చారణ' తప్పుభావముగూడా తప్పినది. "వహాఁ" అనగా వాడు అని తెలుగులో వ్రాయబడి యున్నది. కాని నాగరీ లిపిలో అక్కడ అనే భావము కలది. దానినే మన లిపిలో స్పష్టముగా వ్రాసినచో వహాఁ అని యుండును అనగా అక్కడ.

నూతనలిపి అక్షరములు హల్లులు గుణించునపుడు సంయుక్తములు (వత్తక్షరములు) లేవు. తెలుగట్టులను దీసినచో అవే వత్తక్షరములవును హల్లుగణితములో వత్తక్షరములు మొదట వచ్చును. పిదప అచ్చు యుక్తమైన పూర్ణాక్షరములు వచ్చుచుండును ఇది నూతనలిపియొక్క విధానము.

సంఖ్యలు భాషాచిహ్నములు గణిత చిహ్నములు యథావిధిగా నుండును

నూతనలిపితో వ్రాయబడిన అంశమును జూడవగును. దిగువ చిత్రములో దీనిని జూచినతోడనే తెలిపిని నేర్చవపుడు బాలురకు మిక్కిలి బాధకలుగునని అపవచ్చును ఈ లిపి బాలురనే మాత్రము బాధించదు పురాతన లిపి నేర్చినవారికి కొన్నిదినములవరకు బాధ కొందవచ్చును గాని పిల్లలకిది నూతన మగుటచే నేమియూ బాధయుండదు

పురాతనలిపి హల్లుగణితము పంతుళ్ళు బాలురకు నేర్పునపుడు "క", కు" కా" వత్తిస్తే క్క అని కంఠపాఠము చేయుచుందురు కాని అది "క్క" గాక "కక్" అగును దానిని తప్పుగా "క్క" అని పలుకుటకు పంతుళ్ళు బాధించుచుందురు ఈవిధముగా 36 హల్లుల కన్నిటికి తప్పు గుణితములే బాలుడు నేర్చవలసి వచ్చుచున్నది

ఈ నూతనలిపిలో "అచ్చు లమ

(9 వ పేజి చూడుడు)

ఆంధ్రలిపి సంస్కరణము

అచ్చులు

పురాతనము మరియు నూతనము

అఆఇఈఉఊఋఌఎఏఐఒఓఔంఃఁ

హల్లులు

పురాతనము | నూతనము

క ఖ గ ఘ ఙ	క ఖ గ ఘ ఙ
చ ఛ జ ఝ ఞ	చ ఛ జ ఝ ఞ
ట ఠ డ ఢ ణ	ట ఠ డ ఢ ణ
త థ ద ధ న	త థ ద ధ న
ప ఫ బ భ మ	ప ఫ బ భ మ

యర లళవ శ ష స హ ఱ

అచ్చులు:

క్రొత్తలిపిలో అచ్చులు మనము వ్రాయుచుండు రూపాంతరములే స్వతంత్రముగా వచ్చుచుండును రూపములు వేరు వేరుగాలేవు కొద్దిమార్పులు గలిగినవిగా గలవు తలకట్టు ప్రక్కన యున్నది. ఈవిధంగానే ప్రాచీన లిపులందు అచ్చట చ్చటగానవచ్చును పైభాగములో నుండుటచేత అచ్చటచ్చట మొనలరీతిగా అగుపడుటచే అందము క్షీణించుచున్నది అంతేగాక ఒక వరుస పైభాగములో పెరిగియుండును ఇందులో స్థలాక్రమణమెంతేని గలుగదు "ఇ ఈ" కారములు అప్పకవిలిపినుండి పొందబడినవి "ఌ ౡ" లు తొలగించబడినవి మన భాషలో అట్టే వ్యాప్తిగాలేవు ఈ రెంటికి రూపాంతరములు సంస్కృతలిపిలో సహితము లేవు ఎ, ఏ ఐ అచ్చుల రూపాంతరముల ప్రక్కనే యుంచబడినవి ఇట్టి "ఎ" కారము పూర్వచాళుక్యలిపి మార్పుకాలము క్రీ శ 11 వ శతాబ్దము నాటిది ఆ కాలములో దీనిని "ఏ" కారముగా ఉపయోగించెడివారు దీనినే త్రిప్పి కొద్ది మార్పులతో మూడు విధములు జేయబడినవి ఈ ఐదింటిలో స్థలమాక్రమణము గలుగుచున్నది కాని "ఋ ౠ" రెం లంబరూపములు దొలగుటచేత ఇందుమూలమున స్థలము మిగిలిపోయినది.

హల్లులు

హల్లుల కన్నిటికి తలకట్టు ప్రక్కననే యుంచబడినది

క - మొదట వర్గము యొక్క అక్షరము దీని ప్రక్కనే పొక్కిలి నిచ్చిన మహాప్రాణ 'ఖ' కారముగా మారును ఇదేవిధముగా 'గ' కారమునకు పొక్కిలి నిచ్చిన 'ఘ' కారము మహాప్రాణముగా మారును 'ఙ' కారము ఇది స్వతంత్రాక్షరము ధ్వనిననుసరించి అట్టవర్గములో దరికిని పోలిపోదు. కావునే ప్రత్యేక ఎరుచబడినది. ౠ కారము వ్రాయవలయునన్న మూడుపర్యాయములు కలపవలసి మకారమునకు ఒక ఎత్వము మరియొక్కొమ్ము దీర్ఘము కావలసినచో కొమ్ముకు దీర్ఘమును గలిగించి ఐదు అక్షరముల పరిమాణముగల ఒక "మో"కారమునను. అక్షరము లంబమేగాక అశాస్త్రీయమై యుండును.

అక్షరము లన్నియు ఇంచు మించు నాగరలిపినే పోలియున్నవి రాను రాను రూపములయందు అనేక మార్పులుగలిగి సుస్వరూపముల నొందియున్నవి ప్రతి మహాప్రాణికి పొక్కిళ్లు ప్రక్కననే యివ్వబడినవి పురాతనము వలె మధ్యన నిచ్చినచో అక్షర పరిమాణమునకు బాహ్యమై యుండును ఆఫ్ బాడి అక్షరములు గావలసివచ్చును లేదా ప్రత్యేకాక్షరములు పొక్కిళ్లు గలవి పోతలోయవలసి యుండును క్రీ శ 1409 లో తెలుగు లిపియందు మహాప్రాణులకు పొక్కిళ్లు లేదనే తెలియుచున్నది.

అంతస్థములు

య. కారమునకు మార్పు గలిగింపకుండగానే అప్పకవి లిపినుండి పొందబడినది కాకున్న అక్షరపరిమాణమున కన్న లంబమై ఒకారమును గలిగించవలసి వచ్చినపుడు మకార రీత్యా లంబమై అశాస్త్రీయమై యుండును.

ర= కారము గూడా అప్పకవి లిపి నుండి పొందబడినది. దీనికి పైన సంధి కలిగియున్నది అట్లుగాకున్న "ఆర్య, అను పదమును నూతన లిపి గుణితముచే వ్రాసిన ఆ 'కారమొకటి' "ర" కారము పొల్లు ప్రక్కన "య"ను వ్రాసిన ఆర్యయును "ర" సంధిలేకుండినచో తలకట్టులేని "ర" కారము సున్న వలె గాన్పించును. దీనిని "య" కారముతో సంయుక్తపరచి "ఆ" కారము ఆదిలోనుంచిన "ఆంయ" అని పలుకవలసి యుండును అందుచే "ర" కారమునకు పైన సంధిగలిగించబడినది అను స్వారు మొకటి ప్రత్యేకముగాయున్నది.

ల= కారమునకు తలకట్టు గలిగించబడినది.

వ= కారము "ల" కారమునకు సంబంధించియుండి అలఖు వైనను ధ్వనియందు ప్రత్యేకమే స్ఫురింపజేయుచున్నది అందుకై "ల" కారమునకు పొల్లులిచ్చినది 'శ' కారముగాక 'లహ' అని ఉచ్చరించవచ్చును. ఈ కారణము చేత పూర్వరూపమునే పొందబడియున్నది

వ= కారము పూర్వరీతిగానే యుంచబడినది

ష. కారము వెంగిలిలిపి క్రీ శ. 4 వ శతాబ్దమునాటిది పొందబడినది. లేనిచో దీనిని రెండుపర్యాయములు కలమెత్తి వ్రాయవలసియుండును.

స దీనియందుగూడా కొద్దిమార్పు కలిగినది "స" కారము వ్రాయవలయునిన రెండు పర్యాయములు కలమెత్తి వ్రాయవలసి యుండును. కాకున్న "న" కారమును బోలి యుండును కాబట్టి ప్రక్కన ముడి కలిగించబడినది

హ. కారము పూర్తిగా మార్పబడినది "హ" అక్షరమునకు "ఒ"ప్రత్యమిచ్చినపుడు "య" కార అక్షరమున కుండిన చిక్కులే దీనికి యుండుట వలన ఎత్వము కొమ్ము మళ్లి దానికి దీర్ఘముగలిగి లంబమై నాలుగు అక్షరముల పరిణామముతో "హో" యగును. అందుచే కర్నాటక "హ" కారమునే అనుకరించబడినది

ఱ. కారము "ర" కారముయొక్క అలఖుపుగా నేర్పడినను ధ్వనియందు ప్రత్యేకమే స్ఫురింప జేయుచున్నది. అందుకై "ర" కారమునకు పొక్కిలి నిచ్చిన "అ" కారమునకు పొక్కిలి నిచ్చిన "ఱ" కారమునను "రహ" అని ఉచ్చరించవచ్చును ఈ కారణముచేత పూర్వరూపమునే యుంచి అందు అడ్డగీటు మాత్రము తొలగించ బడినది. కాకున్న దాని ప్రక్కన అచ్చును [illegible] నపుడు కలమెనుకకు పోయి వ్రాయవలసి యుండెను లేదా రెండు పర్యాయములు కలమెత్తి వ్రాయవలసి యుండెను.

'చ' 'కార' 'జ' కారములకు 'చ' కార 'జ' కారముగా వ్రాయవలసి వచ్చినపుడు. అన్య భాషాపదములు వ్రాయునపుడు వచ్చుచుండిన 'ఖ' 'గ' 'ఫ' అను వాటికి క్రింద చుక్కలిస్తబడినవి.

'ఫ' కారము తప్పుగా వ్రాయబడుచున్నది. ఇంగ్లీషులో యుండు 'F' ను చేర్చి వ్రాసిన పదములు 'ఫ' కారమునకే పైన తొవత్తు రీతిగానుండు చిహ్నము నిచ్చి పదపూర్తిజేయుచున్నాము.

'ఫ' కారాక్షరము ఓష్ఠ్యము 'యఫ్' (P) అను అక్షరముయొక్క ఉచ్చారణము దంతోష్ఠము కాన తెలుగు లిపిలో ఒక 'వ' యను అక్షరమే దంతోష్ఠ్యము గాగలదు 'వ' కారమునకై పై చిహ్